నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
06.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

**మార్టిన్ గప్టిల్**

న్యూజిలాండ్ క్రికెటర్ మార్టిన్ గప్టిల్ అంతర్జాతీయ క్రికెట్‌కు జనవరి 8న రిటైర్‌మెంట్ ప్రకటించాడు. 2009లో జట్టులోకి ప్రవేశించి, చివరిసారిగా 2022లో ఆడాడు. మూడు ఫార్మాట్లలో కలిపి 367 మ్యాచ్‌లు ఆడాడు. న్యూజిలాండ్ తరఫున వన్డేల్లో డబుల్ సెంచరీ చేసిన తొలి క్రికెటర్‌గా నిలిచాడు. 198 వన్డేలు, 122 టీ20లు, 47 టెస్టుల్లో కలిపి 23 సెంచరీలు చేశాడు. వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన క్రికెటర్లలో న్యూజిలాండ్ నుంచి రాస్ టేలర్, స్టీఫెన్ ఫ్లెమింగ్ తర్వాత మూడో స్థానం (7346)లో ఉన్నాడు. టీ20ల్లో 3533 రన్స్‌తో కివీస్ నుంచి మొదటి స్థానంలో ఉన్నాడు.

nipuna
Every Wednesday Free Supplement
22 జనవరి 2025
పేజీలు 8

# పెట్రోలియం నుంచి మొదటగా వేరు చేసిన అంశీభూతం ఏది?

## రసాయనిక ఇంధనాలు

1. **నేల బొగ్గు, పెట్రోలియం, సహజ వాయువులు దేనికి ఉదాహరణలు?**
   1) తరగని శక్తి వనరులు
   2) తరిగిపోయే శక్తి వనరులు
   3) 1, 2 4) ఏదీకాదు
2. **ఉపయోగిస్తే తరిగిపోయి మళ్లీ ఉత్పత్తి చేయగలిగేవి?**
   1) తరగని శక్తి వనరులు
   2) తరిగిపోయే శక్తి వనరులు
   3) 1, 2 4) ఏదీకాదు
3. **సౌరశక్తి, వాయుశక్తి, జలశక్తి దేనికి ఉదాహరణలు?**
   1) తరగని శక్తి వనరులు
   2) తరగిపోయే శక్తి వనరులు
   3) 1, 2 4) ఏదీకాదు
4. **ప్రస్తుతం మనం వినియోగిస్తున్న సౌరశక్తి, పవన శక్తి, అలల శక్తి వినియోగ శాతం?**
   1) 12 2) 13 3) 10 4) 15
5. **1950 దాకా ప్రపంచ విద్యుదుత్పత్తిలో సగం దేని ఆధారంగా జరిగేది?**
   1) నీరు 2) నేలబొగ్గు
   3) కట్టెబొగ్గు 4) పెట్రోలియం
6. **పెట్రోలియం ఘన పరిమాణాన్ని కొలవడానికి చమురు పరిశ్రమ ఉపయోగిస్తున్న ప్రమాణం?**
   1) లీటర్లు 2) బ్యారెల్
   3) క్యూసెక్కులు 4) ఘనపు లీటర్లు
7. **ఒక బ్యారెల్ అంటే?**
   1) 200 లీటర్లు 2) 100 లీటర్లు
   3) 159 లీటర్లు 4) 149 లీటర్లు
8. **కింది వాటిలో సరైనదాన్ని గుర్తించండి?**
   1) పవన శక్తిని ఉపయోగించి కొన్ని వేల సంవత్సరాల నుంచి పడవలు, ఓడలు నడుస్తున్నాయి
   2) మొక్కజొన్నలను పిండిగా మార్చడానికి, ఉప్పు తయారీలో సముద్ర నీటిని పైకి పంప్ చేయడానికి పవన శక్తితో నడిచే గాలి మరలను వినియోగించేవారు
   4) పైవన్నీ
9. **సరైన జతను గుర్తించండి?**
   1) గాజు– ఇసుకను ఇతర పదార్థాలతో కరిగించి క్రమంగా చల్లార్చడం వల్ల ఏర్పడుతుంది
   2) బంక మన్ను– కేలినైట్ ఖనిజం నీటిలో కలవడం వల్ల ఏర్పడుతుంది
   3) ప్లాస్టిక్– పెట్రో రసాయనాల నుంచి ఏర్పడుతుంది 4) పైవన్నీ
10. **కింది వ్యాఖ్యల్లో సరైనవి?**
    **వ్యాఖ్య–1:** ముఖ్యమైన సంప్రదాయేతర శక్తి వనరుల్లో జీవ ఇంధనాలు ఒకటి
    **వ్యాఖ్య–2:** జీవ ఇంధనాలు (బయో ఫ్యూయల్స్) విషరహితమైనవి, పునరుత్పాదకమైనవి
    1) వ్యాఖ్య–1 సరైనది
    2) వ్యాఖ్య– 2 సరైనది
    3) వ్యాఖ్య– 1, 2 సరైనవి
    4) ఏదీకాదు
11. **సరైన వాక్యాన్ని గుర్తించండి?**
    ఎ. నేడు ఉపయోగిస్తున్న డీజిల్‌కు ప్రత్యామ్నాయ లేదా సంకలిత ఇంధనంగా జీవ ఇంధనమైన బయో డీజిల్‌ను ఉపయోగించవచ్చు
    బి. సాధారణంగా బయో డీజిల్‌ను వృక్షతైలాలు లేదా జంతువుల కొవ్వులను వివిధ రసాయన చర్యలకు గురిచేసి తయారు చేస్తారు
    సి. బయో డీజిల్ సురక్షితమైనది, దీన్ని డీజిల్ ఇంజిన్లలో ఉపయోగించవచ్చు
    డి. బయో డీజిల్ ఉత్పత్తికి అధిక శాతంలో వ్యవసాయయోగ్యమైన భూమి అవసరం. ముందు కాలంలో ఆహార కొరతకు దారి తీయవచ్చు
    1) ఎ, బి 2) ఎ, సి
    3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి
12. **4000 సంవత్సరాలకు పూర్వమే బాబిలోనియాలో గోడలు, గోపురాల నిర్మాణంలో ఉపయోగించిన పెట్రోలియం ఉత్పన్నం ఏది?**
    1) పెట్రోల్ 2) డీజిల్
    3) అస్ఫాల్ట్ 4) ఎల్‌పీజీ
13. **కింది వాటిలో పూర్వీకులు దీపాల్లో ఇంధనంగా, పడవల్లో నీరు చేరకుండా చేయడానికి, సంప్రదాయ చికిత్సలకు వాడిన ఖనిజ వనరు?**
    1) పెట్రోల్ 2) డీజిల్
    3) కిరోసిన్ 4) పెట్రోలియం
14. **కింది ఖనిజ వనరుల్లో పెట్రోలియంతో పాటు సమాన విలువ గలది?**
    1) సీఎన్‌జీ 2) ఎల్‌పీజీ
    3) కిరోసిన్ 4) సహజ వాయువు
15. **19వ శతాబ్దంలో ముఖ్యమైన ఇంధన వనరు?**
    1) పెట్రోల్ 2) కిరోసిన్
    3) నీరు 4) నేలబొగ్గు
16. **ఎక్కువగా థర్మల్ విద్యుత్తు కేంద్రంలో విద్యుత్తు శక్తి తయారీకి ఉపయోగించే ఇంధనం?**
    1) నేలబొగ్గు 2) పెట్రోలియం
    3) సహజ వాయువు 4) కలప
17. **కింది వాటిలో శిలాజ ఇంధనం కానిది?**
    1) సీఎన్‌జీ వాయువు
    2) ఎల్‌పీజీ గ్యాస్
    3) పెట్రోల్ 4) హైడ్రోజన్
18. **కింది వాటిలో పురాతనమైన ‘ఉష్ణ’, ‘కాంతి’ వనరు?**
    1) పెట్రోల్ 2) డీజిల్
    3) నేలబొగ్గు 4) కిరోసిన్
19. **కింది వాటిలో సరైనదాన్ని గుర్తించండి?**
    ఎ. సహజ వాయువు అభేద్యమైన రాళ్ల మధ్య కొన్ని సార్లు పెట్రోలియంతో కలిసి, కొన్ని సార్లు పెట్రోలియం లేకుండా నిల్వ ఉంటుంది
    బి. పూర్వం పెట్రోలియాన్ని వెలికి తీస్తున్నప్పుడు సహజ వాయువును వదిలివేయడం గాని, కాల్చివేయడం గాని చేసేవారు
    సి. పర్యావరణానికి సురక్షితమైనదని తెలిసిన తర్వాత సహజ వాయువును పెట్రోలియంతో సమాన విలువగలదిగా భావిస్తున్నారు
    డి. దీన్ని అత్యధిక పీడనాల వద్ద సంపీడిత సహజ వాయువుగా నిల్వ ఉంచడం జరుగుతుంది
    1) ఎ, బి 2) బి, సి
    3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి
20. **ఓఎన్‌జీసీ (ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్) ఆధ్వర్యంలో దేశమంతటా దేని కోసం అన్వేషణ జరుగుతుంది?**
    1) పెట్రోల్ 2) పెట్రోలియం
    3) సహజ వాయువులు 4) 2, 3
21. **దేశంలో సహజ వాయువు నిక్షేపాలున్న ప్రాంతాలను గుర్తించండి?**
    1) త్రిపుర, జైసల్మేర్
    2) ముంబయి–హై
    3) కృష్ణా, గోదావరి డెల్టా
    4) పైవన్నీ
22. **కింది వాటిలో సంక్లిష్ట మిశ్రమాన్ని గుర్తించండి?**
    1) పెట్రోల్ 2) పెట్రోలియం
    3) డీజిల్ 4) కిరోసిన్



23. **పెట్రోలియాన్ని ఏ విధానం ద్వారా వివిధ అంశీభూతాలుగా వేరు చేస్తారు?**
    1) స్వేదనం 2) అంశికస్వేదనం
    3) క్రొమటోగ్రఫీ 4) ఉత్పతనం
24. **పెట్రోలియం నుంచి మొదటగా వేరు చేసిన అంశీభూతం ఏది?**
    1) పెట్రోల్ 2) డీజిల్
    3) కిరోసిన్ 4) పారాఫిన్ వ్యాక్స్
25. **నేలబొగ్గు నుంచి పొందగలిగే అంశీభూతాలను గుర్తించండి?**
    1) కోక్ 2) కోల్‌తారు
    3) కోల్‌గ్యాస్ 4) పైవన్నీ
26. **నేలబొగ్గును గాలిలో మండించినప్పుడు ప్రధానంగా విడుదలయ్యే వాయువును గుర్తించండి?**
    1) కార్బన్ డై ఆక్సైడ్
    2) సల్ఫర్ డై ఆక్సైడ్
    3) నైట్రోజన్ ఆక్సైడ్
    4) హైడ్రోజన్
27. **కోక్ విషయంలో సరైనదాన్ని గుర్తించండి?**
    1) ఇది ఒక దృఢమైన, నల్లని సచ్ఛిద్ర పదార్థం
    2) ఇది కార్బన్ స్వచ్ఛమైన రూపం
    3) స్టీల్ తయారీలో లోహ సంగ్రహణలో ఉపయోగిస్తారు
    4) పైవన్నీ
28. **కోల్‌తారు విషయంలో సరైనదాన్ని గుర్తించండి?**
    1) దుర్వాసన గల నల్లటి చిక్కదైన ద్రవం
    2) దాదాపు 200 పదార్థాల మిశ్రమం
    3) కోల్‌తారు ఉత్పత్తులను కృత్రిమ అద్దకాలు, ఔషధాలు, పేలుడు పదార్థాల తయారీలో ఉపయోగిస్తారు
    4) పైవన్నీ
29. **కోల్‌తారు ఉత్పత్తుల ఉపయోగాలను గుర్తించండి?**
    1) ఇంటి పై కప్పు కోసం వాడే పదార్థాల తయారీకి
    2) ప్లాస్టిక్, పెయింట్ తయారీకి
    3) నాఫ్తలీన్ ఉండల తయారీలో
    4) పైవన్నీ
30. **నేలబొగ్గు నుంచి కోక్‌ను పొందేందుకు జరిపే ప్రక్రియలో ఉత్పత్తి అయ్యేది ఏది?**
    1) ఎల్‌పీజీ 2) సీఎన్‌జీ
    3) కోల్‌తారు 4) కోల్‌గ్యాస్
31. **అంశిక స్వేదనం ద్వారా ఉత్పన్నమయ్యే ఉత్పన్నాలు?**
    1) కోక్, కోల్‌తారు, కోల్‌గ్యాస్
    2) పెట్రోల్, డీజిల్, కిరోసిన్
    3) పారాఫిన్ మైనం, బిట్యూమినస్
    4) సంపీడ్యత సహజ వాయువు
32. **అన్ని శిలాజ ఇంధనాలు ఏ ఉత్పన్నాలు?**

**గ్రూప్స్, ఆర్ఆర్బీ, పోలీస్ ప్రత్యేకం**

    1) తరగని 2) తరిగిపోయే
    3) పెట్రోలియం 4) పైవన్నీ
33. **పెట్రోలియం, సహజ వాయువుల నుంచి పొందే ఉపయుక్తకరమైన పదార్థాలను ఏమంటారు?**
    1) పెట్రోలియం పదార్థాలు
    2) సహజ పదార్థాలు
    3) పెట్రో రసాయనాలు
    4) ఏదీకాదు
34. **డిటర్జెంట్లు, కృత్రిమ దారాల తయారీలో ఉపయోగించేవి?**
    1) పెట్రోల్ 2) డీజిల్
    3) పెట్రోరసాయనం
    4) సహజ వాయువు
35. **ద్రవ బంగారాన్ని గుర్తించండి?**
    1) పెట్రోల్ 2) పెట్రోలియం
    3) డీజిల్
    4) పెట్రోరసాయనాలు
36. **పాలిస్టర్, నైలాన్, అక్రిలిక్, పాలిథీన్‌ల తయారీలో వాడే ముడి పదార్థం?**
    1) పెట్రోలియం
    2) పెట్రోరసాయనాలు
    3) సహజ వాయువు
    4) ఎల్‌పీజీ
37. **జీవ పదార్థం భూమి లోపలికి కూరుకుపోవడం వల్ల అధిక పీడనం, ఉష్ణోగ్రతల ప్రభావం వల్ల ఏర్పడే పదార్థం?**
    1) పెట్రోల్ 2) పెట్రోలియం
    3) బొగ్గు 4) సహజ వాయువు
38. **నేలబొగ్గు అధిక మొత్తంలో కార్బన్‌ను కలిగి ఉండటంతో జీవ పదార్థం బొగ్గుగా మారే నెమ్మదైన ప్రక్రియ ఏది?**
    1) కార్బొనైజేషన్
    2) పాశ్చరైజేషన్
    3) విద్యుత్తు విశ్లేషణం 4) ఏదీకాదు
39. **నేలబొగ్గును ఏ ఉష్ణోగ్రత వద్ద కార్బొనైజేషన్ చేస్తారు?**
    1) $5000^{0}C$
    2) $1000^{0}C$
    3) $100^{0}C$
    4) $10,000^{0}C$
40. **నేలబొగ్గును కార్బొనైజేషన్ చేసినపుడు ఏర్పడే వాయువు?**
    1) ఎల్‌పీజీ వాయువు
    2) కోల్‌గ్యాస్
    3) సీఎన్‌జీ వాయువు
    4) మీథేన్ వాయువు
41. **పెట్రోలియం ఏ జీవి అవశేషాల వల్ల ఏర్పడేది?**
    1) ప్లాంక్టన్ 2) సాల్మోనెల్లా
    3) కేలినైట్ 4) విబ్రో
42. **పారాఫిన్ వ్యాక్స్‌తో తయారయ్యే పదార్థాలను గుర్తించండి?**
    1) ఆయింట్‌మెంట్ 2) ఫేస్‌క్రీమ్
    3) గ్రీజు 4) పైవన్నీ
43. **వ్యాజ్‌లీన్ తయారీకి ఉపయోగపడేది ఏది?**
    1) పారాఫిన్ వ్యాక్స్ 2) పెట్రోల్
    3) కోల్ 4) కోక్
44. **పెట్రో రసాయనాల ఉత్పత్తులు వ్యవసాయ రంగంలో వేటి తయారీకి ఉపయోగిస్తారు?**
    1) ఎరువులు
    2) ప్లాస్టిక్ గొట్టాలు
    3) వ్యవసాయ పనిముట్లు
    4) పైవన్నీ
45. **సౌందర్య సాధనాలు, ఔషధాలు, పాలిష్ చేసే ద్రవాలు కింది వాటితో తయారు చేస్తారు?**
    1) పెట్రోలియం
    2) సహజ వాయువు
    3) పెట్రో రసాయనాలు
    4) ఏదీకాదు
46. **పెట్రో రసాయన ఉత్పత్తులతో పారిశ్రామిక రంగంలో తయారు చేసే వాటిని గుర్తించండి?**
    1) బెల్ట్‌లు 2) తోలు పట్టీలు
    3) టైర్లు 4) పైవన్నీ
47. **శిలాజ ఇంధనాల అతి వినియోగ ప్రభావాలను గుర్తించండి?**
    1) గాలి కాలుష్యం
    2) గ్రీన్‌హౌస్ ప్రభావం
    3) భూతాపం, ఆరోగ్య సమస్యలు
    4) పైవన్నీ
48. **కింది ఏ నేలబొగ్గు శ్రేష్ఠమైనది?**
    1) బిట్యూమినస్ 2) లిగ్నైట్
    3) ఆంత్రసైట్ 4) పీట్
49. **షూ పాలిష్‌ను తయారు చేయడానికి కింది వాటిలో ఏ పదార్థాన్ని వాడతారు?**
    1) పారాఫిన్ మైనం 2) పెట్రోలియం
    3) డీజిల్
    4) లూబ్రికెంట్ నూనె
50. **కోల్‌తారు ఉపయోగం కానిది గుర్తించండి?**
    1) ఉక్కు తయారీ 2) మందులు
    3) రంగులు
    4) క్రిమి సంహారకాలు

**సమాధానాలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1-2, | 2-1, | 3-1, | 4-3, | 5-2, |
| 6-2, | 7-3, | 8-4, | 9-4, | 10-3, |
| 11-4, | 12-3, | 13-4, | 14-4, | 15-4, |
| 16-1, | 17-4, | 18-3, | 19-4, | 20-4, |
| 21-4, | 22-2, | 23-2, | 24-3, | 25-4, |
| 26-1, | 27-4, | 28-4, | 29-4, | 30-4, |
| 31-2, | 32-3, | 33-3, | 34-3, | 35-2, |
| 36-2, | 37-3, | 38-1, | 39-1, | 40-2, |
| 41-1, | 42-4, | 43-1, | 44-4, | 45-3, |
| 46-4, | 47-4, | 48-3, | 49-4, | 50-1. |

అల్లం సాయికృష్ణ
విన్నర్స్ పబ్లికేషన్స్
9490140420

